IQAC

# ఆంధ్రగీర్వాణ భాషా పరిషత్

## 2018-19

## సాహితీ సదస్సు

**వేదిక:**

**కళాశాల తరగతి గది - 14**

**డి.యన్.ఆర్.కళాశాల, భీమవరం**

# ఆహ్వానము

# ఆంధ్రగీర్వాణ భాషా పరిషత్

## డి.యన్.ఆర్. కళాశాల, భీమవరం

గురు పూర్ణిమ సందర్భంగా

# సాహితీ సదస్సు

సభాధ్యక్షులు : డా॥ కె.వి.వి.ఎ.పి.టి. సూర్యారావు, M.A., M.Sc., Ph.D.
ప్రిన్సిపాల్, డి.యన్.ఆర్. కళాశాల

వక్త : డా॥ డి.వి.ఎస్.ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, M.A., M.Phil., Ph.D.
సంస్కృత శాఖ, డా॥బి.వి.రాజు కళాశాల, భీమవరం

అంశం : ప్రతి గురువు ఒకనాటి శిష్యుడే

వేదిక : కళాశాల తరగతి గది - 14

తేది : ది. 27-07-2018 ఉదయం గం॥ 11.00 లకు

రసహృదయులకు ఇదే మా సాదర ఆహ్వానం

భవదీయులు
డా॥ యు. శ్రీరామరాజు
సంచాలకులు (కన్వీనర్)
ఆంధ్రగీర్వాణ భాషా పరిషత్
డి.యన్.ఆర్. కళాశాల, భీమవరం




ఆంధ్ర గీర్వాణ భాషా పరిషత్తు
(అటానమస్)
కళాశాల













☎ ...-224119
దంతులూరి నారాయణరాజు కళాశాల (అటానమస్), భీమవరం-534202
[D.N.R. COLLEGE (AUTONOMOUS), BHIMAVARAM - 534 202]

ఆంధ్ర గీర్వాణ భాషాశాఖ
(Andhra Geervana Bhasha Sakha)

తేది (Date) 27/07/2018

# ప్రతిగురువు ఒకనాటి శిష్యుడే

గురు పౌర్ణమి సందర్భంగా భీమవరం లోని డి.యన్.ఆర్. కళాశాల లో ఆంధ్ర గీర్వాణ భాషా శాఖ లో శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కె.వి.వి.ఎ.పి.శి సూర్యారావు గారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి నిమిషం వృధా చేయకుండా గురువుల వద్ద ఎక్కువ కాలం గడుపుతూ తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ సమయాన్ని సార్థకం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా॥ డి.వి.ఎస్.ఎస్.ఎస్.ఆర్. ప్రసాదు గారు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రతి గురువు ఒకనాటి శిష్యుడే అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. నాటి కాలం విద్యకు నేటి కాలం విద్యకు చాలా తేడా ఉన్నాయన్నారు. అనంతరం ఆంధ్ర గీర్వాణ భాషా శాఖ తరపున సదస్సు కన్వీనర్ డా॥ యు. శ్రీరామరాజు మాట్లాడుతూ ఆది శంకరాచార్యులే గురుపూజోత్సవాన్ని ప్రారంభించారని ఆది గురువు శివుడని. జగద్గురువు భగవద్గీతను బోధించిన శ్రీకృష్ణుడని పరాశర మునికి సత్యవతికి వేద వ్యాసుడు పౌర్ణమి రోజున జన్మించిన కారణంగా వ్యాస పూర్ణిమ అని. ఆషాఢ పూర్ణిమని గురుపౌర్ణమి యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యమ్. రమేష్. వి. నరసింహారావు. ఆర్. సంధ్యారాణి డి. ప్రశాంత కుమారి మొదలగు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇట్లు

Dr. U. Sree Rama Raju
సంచాలకులు (కన్వీనర్)

PRINCIPAL

భీమవరం 27-7-2018 శుక్రవారం

అస్త్రం





# ప్రతి గురువు ఒకనాటి శిష్యుడే

భీమవరం, జులై 27 : గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక డి.ఎన్.ఆర్. కాలేజిలో ఆంధ్ర గీర్వాణ భాషా శాఖలో ఈ రోజు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాలేజ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.వి.ఎ.పి.టి. సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థులు గురువులవద్ద ఎక్కువ కాలం గడుపుతూ సమయాన్ని సార్థకం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ డి.వి.ఎస్. ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి గురువు ఒకనాటి శిష్యుడే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నాటి కాలం విద్యకు నేటి కాలం విద్యకు చాలా తేడా ఉందన్నారు. అనంతరం ఆంధ్ర గీర్వాణ భాషా శాఖాధిపతి, సదస్సు కన్వీనర్ డాక్టర్ యు. శ్రీరామరాజు మాట్లాడుతూ ఆది శంకరాచార్యులే గురుపూజోత్సవాన్ని ప్రారంభించారని, ఆది గురువు శివుడని, జగద్గురువు భగవద్గీతను బోధించిన శ్రీకృష్ణుడని, పరాశర మునికి సత్యవతికి వేదవ్యాసుడు పౌర్ణమి రోజున జన్మించిన కారణంగా వ్యాసపూర్ణిమ అని, ఆషాఢ పూర్ణిమ అని గురు పౌర్ణమి విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. రమేష్, పి. నరసింహారావు, ఆర్. సంధ్యారాణి, డి. ప్రశాంత్ కుమార్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి

పశ్చిమగోదావరి | శనివారం |
జూలై | 28 | 2018

# కళాశాలల్లో గురుపౌర్ణమి వేడుకలు






గురుపౌర్ణమి సందర్భంగా డీఎన్నార్ కళాశాలలో శ్రీరామరాజును సత్కరిస్తున్న దృశ్యం. కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ చెట్లపల్లి జగన్‌మోహన్

భీమవరం: స్థానిక డీఎన్నార్ కళాశాలలో గురుపౌర్ణమి సందర్భంగా ఆంధ్ర గీర్వాణ భాషాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె.సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథాచేయకుండా ఎక్కువ సమయం ఉపాధ్యాయులతో గడపాలన్నారు. ఆంధ్రగీర్వాణ భాషాశాఖాధిపతి డాక్టర్ యు.శ్రీరామరాజు మాట్లాడుతూ ఆదిశంకరాచార్యులే గురుపూజోత్సవాన్ని ప్రారంభించారని ఆది గురువు శివుడని జగద్గురువు భగవద్గీతను బోధించిన శ్రీకృష్ణుడని పరాశరమునికి సత్యవతికి వేదవ్యాసుడు పౌర్ణమిరోజున జన్మించినందున వ్యాసపూర్ణిమ గురుపౌర్ణమిగా విశిష్టతను సంతరించుకుందని వివరించారు. అనంతరం శ్రీరామరాజును ఘనంగా సత్కరించారు.

**కేజీఆర్ఎల్ కళాశాలలో..**

స్థానిక కేజీఆర్ఎల్ డిగ్రీ కళాశాలలో గురుపౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మెంటే రామ్‌మనోహర్ మాట్లాడుతూ వ్యాసుడు మనకందించిన సంస్కృత సాహిత్య సంపదను, సాంప్రదాయాలను నేటికీ మనం అనుసరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సాయిదుర్గాప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ మెంటే త్రినాథ్, రాధారమణ, జవ్వాది ప్రభాకర్, కొటికలపూడి రమణ, రామకృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

**భారతీయ విద్యాభవన్స్‌లో..**

భీమవరం: స్థానిక భారతీయ విద్యాభవన్స్ స్కూల్లో శుక్రవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత సాంస్కృతిక సంఘం కన్వీనర్ డాక్టర్ చెట్లపల్లి జగన్‌మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై గురుశిష్యుల బంధం, దానివల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. వ్యాసుడు భారత సాహిత్యానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఎస్వీ రమాదేవి, డైరక్టర్ డాక్టర్ బీవీ శేషగిరిరావు, హెచ్ఎం షీలా, పి.కార్తీక్, వనజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జగన్‌మోహన్‌ను సత్కరించారు.

ఈనాడు పశ్చిమగోదావరి

శనివారం 28 జులై 2018

## గురువు ఒకనాటి శిష్యుడే



డాక్టర్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**డీఎన్నార్‌రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే:** గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని డీఎన్నార్ కళాశాలలో సదస్సు నిర్వహించారు. ఆంధ్ర గీర్వాణ భాషాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో గురువు స్థానం గురించి వివరించారు. గురువు కూడా ఒకనాటి శిష్యుడేనని పేర్కొన్నారు. అనంతరం పలువురు అధ్యాపకులను సన్మానించారు. ప్రధానాచార్యుడు డాక్టర్ కె. సూర్యారావు, డాక్టర్ డీవీఎస్ఎస్ఆర్ ప్రసాద్, డాక్టర్ యు. శ్రీరామరాజు, యం. రమేష్, పి. నరసింహారావు, ఆర్. సంధ్యారాణి, డి. ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.